www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
12.09.2024
సంపుటి:2 సంచిక:319

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## యూట్యూబ్ లు తలుచుకుంటే రేవంత్ ను గద్దె దించుతాయి



- యూట్యూబర్లపై ఉక్కుపాదం మోపడం సరికాదు
- అక్రమాలు ఎండగడుతుంటే తట్టుకోలేకే ఆరోపణలు
- గతంలో యూట్యూబ్ చానళ్లను వాడుకోలేదా?
- రుణమాఫీ చేయకపోతే ప్రశ్నించడం నేరమేనా?
- వృద్ధులకు ఇస్తామన్న పింఛన్ మింగేశారు..
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు

..మిగతా 2 లో



## దేశ ద్రోహ చర్యలు రాహుల్ గాంధీకి అలవాటే

- దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా ఉంటున్నాడు
- దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నాడు
- రిజర్వేషన్లు ఎవరూ రద్దు చేయలేరు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భాజపా నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై మండి పడ్డారు. దేశాన్ని విభజించేందుకు కుట్ర పన్నుతున్న శక్తులకు అండగా నిలబడటం రాహుల్‌కు, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. "దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన దేశవ్యతిరేక, రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే, విదేశీ గడ్డపై భారత్ వ్యతిరేక ప్రకటనలైనా సరే.. ఆయన ప్రతిసారీ దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ప్రాంతీయవాదం, మతం, భాష పరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్

..మిగతా 2 లో

## నేను రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు

- నా వ్యాఖ్యలు వక్రీకరించారు
- అందరికీ రిజర్వేషన్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ విధానం
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తాం
- ఆ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన రాహుల్ తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. తాను రిజర్వేషన్లకు వ్యతిరేకిని కాదని స్పష్టంచేశారు.

"నేను రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. నా వ్యాఖ్యలను తప్పుగా చూపేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఈ రోజు దీనిపై ఒక స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లను 50 శాతానికి మించి తీసుకెళ్తాం" అంటూ రాహుల్ వివరణ ఇచ్చారు. కాగా.. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు.

**పదేళ్లలో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైంది**
**అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**

ఇందులో భాగంగా ఓ సమావేశంలో పాల్గొన్న ఆయన రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీనిపై తాజాగా స్పందించిన రాహుల్.. తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు.



## రాహుల్ గాంధీ ఇంటి వద్ద ఉద్రిక్తత

- సిక్కు సమాజాన్ని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి
- బీజేపి సిక్కు సెల్ సభ్యులు

లోక్ సభ విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో.. సిక్కులపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు ఖండిస్తున్నారు. రాహుల్ వ్యాఖ్యలు సిక్కు సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయంటూ ఆ పార్టీ సిక్కు సెల్ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ ఇంటిని వారు ముట్టడించారు. రాహుల్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు. తొలుత విజ్ఞాన్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాహుల్ నివసిస్తున్న 10 జనపథ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ వారిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకారులు, పోలీసులకు తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. విదేశాల్లో ఆయన భారత్ పరువు తీస్తున్నారు. సిక్కుల

..మిగతా 2 లో

## ఈ ఏడాది 35 వేల ఉద్యోగాలు

- పెద్దోళ్లు ఆక్రమణలు విడిచిపెట్టి వెళ్లిపోవాలి
- లేదంటే వాటిని కూల్చేస్తాం
- నిరుద్యోగులకు భయం అక్కర్లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కొందరు పెద్దలు ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్‌లు కడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "ఫాంహౌస్‌ల నుంచి నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయి. దీంతో పేదల ఇళ్లు మునుగుతున్నాయి. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఆక్రమణలు వదిలి గౌరవంగా తప్పుకోండి. వాటిని కూల్చే బాధ్యత తీసుకుంటాం. కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా.. కోర్టుల్లో కొట్లాడతాం. హైదరాబాద్ కాలుష్యం నల్గొండకు చేరుతోంది. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. ఇక్కడి పరివాహక ప్రాంతంలో పేదల ఆక్రమణలు ఉన్నాయి. వారి పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుంది. మూసీ వెంట ఉన్న 11 వేల మంది బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తాం.



**టీజీపీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవు**

గత ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణలో డిసెంబర్ 3న ప్రజాపాలన ఆవిర్భవించింది. కాంగ్రెస్ వచ్చాక 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించాం. మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం. టీజీపీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి. ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికేషన్లు వరుసగా ఇస్తోంది. నిరుద్యోగుల వినతి ప్రకారం గ్రూప్2 పరీక్షలు వాయిదా వేశాం. సైబర్, గంజాయి నేరాలను ఉక్కుపాదంతో అణచివేయాలి. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో వ్యసనాలకు తావు లేదు. కులవృత్తులతో పాటు చేతి వృత్తులను బలోపేతం చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపించాం.



## 232 అక్రమ నిర్మాణాలు కూల్చేశాం

- 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం
- ప్రభుత్వానికి వెల్లడించిన హైడ్రా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకు పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. రామ్‌నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం

..మిగతా 2 లో



## రేవంత్ పాలనలో గాలిలో దీపంలా ప్రజల ఆరోగ్యం

- ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణలో ఘోర వైఫల్యం
- డాక్టర్ల కొరత,మందుల లేమితో ఆసుపత్రులు
- రానున్న రోజుల్లో కేసులు మరింత పెరిగే ప్రమాదముంది
- ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం కావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

..మిగతా 2 లో



## మార్చి నాటికి 4000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- విద్యుత్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

..మిగతా 2 లో



## ఫిరాయించినోళ్లకు ఇజ్జత్ లేదా?

- చీరలు గాజులు చూపించిన కౌశిక్ రెడ్డి
- మగాళ్లు కాదా? అంటూ తీవ్రస్థాయిలో ఫైర్
- చెప్పు చూపించిన కాంగ్రెస్ మహిళా నేతలు
- చిచ్చు రేపిన ఫిరాయింపుల లొల్లి

..మిగతా 2 లో




## మమ్మల్ని ఆపేదెవరు

- చందానగర్ జిహెచ్ఎంసి సిబ్బంది దూకుడు
- అక్రమాలను అడ్డుకునే వారే లేరు
- ఇంకెన్నాళ్ళు వీరి ఆగడాలు
- వీళ్లనుంచి మాకు మోక్షం లేదా..బాధితుల ఆవేదన

..మిగతా 2 లో



# రాహుల్ గాంధీ ఇంటి వద్ద ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి**

తలపాగపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు" అని బీజేపీ నేత ఆర్‌పి సింగ్ అన్నారు. దేశంలో 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

**రాహుల్ ఏమన్నారంటే..**

ఆర్‌ఎస్‌ఎస్ .. కొన్ని రాష్ట్రాలు, మతాలు, భాషలు, వర్గ ప్రజలను తక్కువ అన్న అభిప్రాయంతో చూస్తోందని రాహుల్ ఆరోపించారు. అలాగే భారత్‌లో సిక్కు మతస్థులను తలపాగా పెట్టుకునే అవకాశాన్ని కల్పిస్తారో లేదో అని, సిక్కులకు గురుద్వారా వెళ్లనిస్తారో లేదో అంటూ వ్యాఖ్యానించారు. దేశంలో జరుగుతున్నది రాజకీయ పోరాటం కాదని పేర్కొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

- కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

**సూర్యాపేట, విశాలభారతి** అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఐదో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డు శ్రీ వాసవి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన దాతగా వ్యవహరించి భక్తుల అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 45వ వార్డులు వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో పాటు ఎక్కువగా అన్నదానాలకు ప్రాముఖ్యతనిస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నామని తెలిపారు. కుల మతాలకతీతంగా జరుపుకొని వినాయకుని పండుగలో అన్నదాన దాతగా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకొని సూర్యాపేటలో 45 వార్డు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని నడుచుకోవాలని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో 45వ వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జి నాగేందర్, మిట్టపల్లి రమేష్, నగిరి సుదర్శన్, నల్లపాటి రమేష్, తేడ్ల యాదగిరి, యమ సందీప్, యమ లక్ష్మీనారాయణ, శిరీష, శ్రీదేవి, జ్యోతి, కలకోట నరసయ్య,రేవతి, దేవరశెట్టి సురేష్, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, గుండా శంకర్, అనురాధ,రాధిక తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా కుంభం శ్రీనివాస్ రెడ్డి

**చింతపల్లి విశాల భారతి** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులుగా ప్రస్థానం ప్రారంభించి చింతపల్లి మండలంలో బీజేవైఎం నాయకులుగా, బిజెపి మండల నాయకులు గా దేవరకొండ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శ్రీనివాస్ రెడ్డి గత 20 సంవత్సరాల నుండి పార్టీకిసేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలకు గాను భారతీయ జనతా పార్టీ గుర్తించి పార్టీలో వారికి జిల్లాలో సముచిత స్థానాన్ని కల్పించారు. వారు గతంలో ఎన్నో ఉద్యమ కార్యక్రమాలలో కార్యకర్తల ప్రోత్సహిస్తూ మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసిన వ్యక్తుల్లో శ్రీనివాస్ రెడ్డి ఒకరని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. పార్టీకి వారు చేసిన సేవలు గుర్తిస్తూ నేడు నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు ఆధ్వర్యంలో కుంభం శ్రీనివాస్ రెడ్డికి ఇసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి చింతపల్లి మండలం శాఖ ఆధ్వర్యంలో పరువు కార్యకర్తలు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్,బొడ్డు మహేష్,జిల్లా నాయకులు ధరణి పతిరమణారావు, మోర వెంకటరమణ, వెన్నం శేఖర్, మాజీ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, తదితరులు వారికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# యూట్యూబ్ లు తలుచుకుంటే రేవంత్ ను గద్దె దించుతాయి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

యూట్యూబ్ చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. యూట్యూబర్లు తలుచుకుంటే సీఎం రేవంత్ ను గద్దె దించడం పెద్ద విషయమేమీ కాదని గుర్తుంచుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హెచ్చరించారు. గతంలో యూట్యూబ్ చానళ్లను అడ్డం పెట్టుకొని వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి.. నేడు అదే యూట్యూబర్ లపై సీఎం రేవంత్రెడ్డి ఉక్కుపాదం మోపడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు. యూట్యూబర్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నర్సాపూర్ లో మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడారు.

**ఆ అక్కసుతోనే**

రాష్ట్రంలో సీఎం రేవంత్ చేస్తున్న అక్రమాలను, మాట తీరును ఎండగడుతుంటే అది చూసి తట్టుకోలేక యూట్యూబర్లను తక్కువ చేసి మాట్లాడటం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి తనకు అవసరమైతే ఒకలా ఉంటారని.. అవసరం తీరిపోయాక మరోలా ఉంటారని హరీష్ అన్నారు. 'ఒడ్డు దాటకముందు ఓడ మల్లన్న.. ఒడ్డు దాటక బోడ మల్లన్న' తీరుగా రేవంత్ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. 'ఈ యూట్యూబ్ లనే వాడుకొని గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేసి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పి అధికారంలోకి వచ్చింది మీరు కాదా?' అని హరీష్ ప్రశ్నించారు. వాళ్ల బండారాన్ని బట్టబయలు చేసి.. అవినీతిని బయట పెడుతుంటే రేవంత్ రెడ్డి తట్టుకోలేక పోతున్నారని, ఆ అక్కసును యూట్యూబర్ల మీద చూపిస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు.

**రుణ మాఫీ జాడేది**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుండి బీఆర్ఎస్‌కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. నిత్యం ఏదో వారిపై వీరు.. వీరిపై వారు విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని సీఎం రేవంత్ మర్డర్ చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట మసక బారిందన్నారు. హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారు తప్ప మరొకటి లేదన్నారు. రేవంత్ ఫార్మసిటీ, మెట్రో రైలు విషయంలో రూటు మార్చారని ఆరోపించారు. నర్సాపూర్ లో ఏ గ్రామానికి పోయినా రుణమాఫీ కాలేదని చెబుతున్నారని హరీష్ రావు తెలిపారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ నాయకులను రైతులు రూములో వేసి బందిస్తున్నారు.

# రేవంత్ పాలనలో గాలిలో దీపంలా ప్రజల ఆరోగ్యం

- ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణలో ఘోర వైఫల్యం
- డాక్టర్ల కొరత,మందుల లేమితో ఆసుపత్రులు
- రానున్న రోజుల్లో కేసులు మరింత పెరిగే ప్రమాదముంది
- ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం కావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పాలనలో ప్రజారోగ్యం పూర్తిగా పట్టాలు తప్పి, గాలిలో దీపంలా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడుతూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోవడం దిగజారిన ప్రజారోగ్య వ్యవస్థకు, ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ప్రభుత్వం ముందస్తుగా దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడం, పారిశుధ్య నిర్వహణలో ఘోర వైఫల్యం, పరిశుభ్రమైన మంచినీళ్లు అందించకపోవడం వల్లే ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. విషజ్వరాలు, డెంగీ, చికున్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్లు, శ్వాసకోశ సమస్యలు, డయేరియా కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం కావాలి. అనారోగ్యం బారిన పడిన చిన్న పిల్లల చికిత్స విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. రానున్న రోజుల్లో కేసులు మరింత పెరిగే ప్రమాదముందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో.. డాక్టర్ల కొరత, మందుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితులను చక్కదిద్దాలి. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఒక్కరు మరణించినా.. కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయి. కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే రోడ్డునపడతాయి. కాబట్టి యుద్ధప్రాతిపదికన వైద్యారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" కేటీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ సర్కార్ విద్యార్థుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్ధాంతరంగా ఆపేసి కాంగ్రెస్.. విద్యార్థుల పొట్టగొడుతోందని కేటీఆర్ విమర్శించారు. "బీఆర్ఎస్ హయాంలో అమలైన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను అర్ధాంతరంగా ఆపేసి.. కేంద్రం ఈ పథకాన్ని మొదలుపెట్టాలని మొరపెట్టుకోవడం విడ్డూరం.. హాస్యాస్పదం.. నాడు తెలంగాణలో విజయవంతంగా నడిచిన ఈ పథకం ఊపిరితీసి.. రాష్ట్రంలోని సుమారు 28 వేల పాఠశాలల్లోని లక్షలాది మంది విద్యార్థుల పొట్టగొట్టారు.

ఇప్పటికే.. రైతుబంధు, రైతుబీమాను, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్‌ను రద్దు చేశారు. చివరికి..పిల్లల ఆకలి తీర్చే బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కూడా ఆపేశారు. చిన్నారులంటే కాంగ్రెస్‌కు ఎందుకింత చిన్నచూపు.పేదల ఇళ్లల్లో ఉదయం అల్పాహారం ఉండదనే ఉద్దేశంతోనే విద్యార్థుల కోసం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ కు శ్రీకారం చుట్టాం. ఉదయం ఇంట్లో ఏమీ తిని రాకపోవడం వల్ల విద్యార్థులు ప్రార్థన సమయంలోనే కళ్లు తిరిగి పడిపోయిన సంఘటనలు.. క్లాసుల మధ్యలోనే నీరసించిన సందర్భాలు కోకొల్లలు. చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు.. పౌష్టికాహారం అందించాలన్న సమున్నతమైన ఆలోచన ఈ పథకం వెనక దాగి ఉందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించకపోవడం దురదృష్టకరం. పిల్లలే కాదు.. వారి తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ పొందిన ఈ పథకానికి సడెన్ బ్రేకులు వేసి.. ఇప్పుడు కేంద్రం తలుపు తట్టినంత మాత్రాన కాంగ్రెస్ సర్కారు చేసిన పాపం ఊరికే పోదు" అని కేటీఆర్ అన్నారు.




# 232 అక్రమ నిర్మాణాలు కూల్చేశాం

**మొదటిపేజీ తరువాయి**

చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

# ఫిరాయించినోళ్లకు ఇజ్జత్ లేదా?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విమర్శలు చేసేందుకు తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ పెట్టిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి చీర , గాజులు పంపుతున్నట్లుగా ప్రకటించారు.వారంతా ఆ చీర గాజులు వేసుకుని పబ్లిక్ లో తిరగాలని సూచించారు.వారికి ఇజ్జత్ లేదని ఆరోపించారు.పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను మహిళలను కించపరిచేలా ఉండంతో కాంగ్రెస్ మహిళా నేతలు గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ పెట్టి పాడి కౌశిక్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చీర, గాజులు పంపడం అంటే ఏమిటని.. మహిళలను చేత కాని వాళ్లగా చెబుతున్నారా అని ప్రశ్నించారు. మహిళల్ని కించ పరిచేలా మాట్లడితే చెప్పుదెబ్బలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి పాడి కౌశిక్ రెడ్డికి షూ చూపించారు. రాజకీయాల్లో మహిళలను అవమానించే పద్దతి మంచిది కాదని.. తెలంగాణ ఉద్యమంలో మహిళలో ముందుండి ఉద్యమాన్ని నడిపించారని గుర్తు చేశారు. మరోసారి కించ పరిచేలా చీర గాజులు చూపిస్తే చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ఇదే మొదటి సారి గాదని పదే పదే మహిళల్ని కించ పరిచేలా మాట్లాడుతున్నారని అందుకే.. చెప్పు చూపించాల్సి వచ్చిందని కాంగ్రెస్ మహిళా నేతలు స్పష్టం చేశారు. పాడి కౌశిక్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని .. మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ రెడ్డికి పాడె ఎక్కే సమయం వచ్చిందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మండిపడ్డారు. భార్య, కుమార్తెలతో ఆత్మహత్యలు చేసుకుంటానని బెదిరించి కౌశిక్ రెడ్డి గెలిచారడన్నారు. పాడి కౌశిక్ రెడ్డి దరిద్రపు గొట్టు చరిత్ర అందరికీ తెలుసన్నారు.

# దేశ ద్రోహ చర్యలు రాహుల్ గాంధీకి అలవాటే

**మొదటిపేజీ తరువాయి**

రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టింది. రిజర్వేషన్ల రద్దు గురించి మాట్లాడి.. వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందుంచారు. ఆయన మనసులో మెదిలే ఆలోచనలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయి. ఇక్కడ నేను రాహుల్‌కు ఒక విషయం స్పష్టంచేయాలని అనుకుంటున్నాను. భాజపా ఉన్నంతకాలం రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అలాగే దేశభద్రతతో ఆటలాడలేరు'' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్య పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ పలు ప్రసంగాలు చేశారు. ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ.. '' ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదు. అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంది. భారత్‌లో ఇప్పటికీ నిష్పక్షపాత పరిస్థితులు లేవు. ఆ రోజులు వచ్చిన తర్వాత రిజర్వేషన్ల రద్దు గురించి మేం ఆలోచిస్తాం'' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ''మీడియా, దర్యాప్తు ఏజెన్సీలతో ప్రజలను ఒత్తిడికి గురిచేసి.. బీజేపీ, ప్రధాని మోడీ భయాన్ని వ్యాప్తి చేశారు. కానీ, ఎన్నికల తర్వాత అదంతా తారుమారైంది. ఇప్పుడు బీజేపీని చూసి ఎవరూ భయపడట్లేదు. ఇప్పుడు పార్లమెంట్‌లో నేను ప్రధాని ముందుకెళ్లి.. '56 అంగుళాల ఛాతీ ఇక చరిత్రే' అని చెప్పగలను'' అని రాహుల్ ఎద్దేవా చేశారు. భారత్‌లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్‌ఎస్‌ఎస్ అర్థం చేసుకోలేకపోతోందన్నారు. అయితే, విదేశీ గడ్డపై రాహుల్ దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేయడంతో బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు.



# మార్చి నాటికి 4000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని, ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. 2025 మార్చి కల్లా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 4000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన శ్రామికులను పెద్దఎత్తున సమకూర్చుకోవాలన్నారు. ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లేన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

# చాకలి ఐలమ్మకు గుర్తింపు పట్ల హర్షం

**తెలంగాణ తల్లిగా ప్రకటించాలి**
**చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్:నాగిళ్ళ శంకర్(కలం ఐదారి)**

**విశాల భారతినల్గొండ:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ పేరును కోఠిలోని కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించడం .పట్ల ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్(ఐదారి:కలం)కోఆర్డినేటర్ పగిళ్ల సందీప్ మాట్లాడుతూ నాడు భూస్వాములకు వ్యతిరేకంగా దేశ్ముఖ్ ఆగడాలపై తిరుగుబాటు బహుట చాకలి ఐలమ్మ నాడు ఆంధ్ర మహాసభ ప్రేరణతో చాకలి ఐలమ్మ చేసిన భూ పోరాటం వల్ల అనేకమంది పేదలకు భూమి లభించింది. నేడు తెలంగాణలో ప్రజా ఉద్యమాలకు చాకలి ఐలమ్మ ప్రేరణ ఇచ్చింది అదేవిధంగా. తెలంగాణ ప్రభుత్వము నిర్వహణ తలపెట్టిన సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడతానన్న ఆలోచన గొప్ప విషయం.ఆ తెలంగాణ తల్లి వీరనారి చాకలి ఐలమ్మ గా గుర్తించి తెలంగాణ తల్లిగా ప్రకటించాలని కోరారుచాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులలో ఒకరైన ఐలమ్మ మునిమనుమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్ రెడ్డి ప్రకటించడం.పట్ల చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ హర్షం వ్యక్త పరుస్తుంది. నేటి యువత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడవాలని.ఈ సందర్భంగా నాగిళ్ళ శంకర్.పగిళ్ల సందీప్ లు అన్నారు



# మమ్మల్ని ఆపేదేవరు

**శేరిలింగంపల్లి,విశాలభారతి;**

జిహెచ్ఎంసి వెస్ట్ జోన్ జోనల్ పరిధి చందానగర్ సర్కిల్ 21లో చందానగర్ జిహెచ్ఎంసి సిబ్బంది దూకుడు తీరును చూసి తోటి కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది, సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఐన సరే మేం ఇద్దరం ఎవ్వరిని లెక్కచేయం,కనీసం మాట కూడ వినం అన్నట్లు బరితెగించిపోతున్నారు. సర్కిల్లో అక్రమాలకు ఆద్యులు, వీళ్ళను అడ్డుకునే వారే లేరు అంటే అతిశయోక్తి కాదమో.ఇంకెన్నాళ్ళు వీరి ఆగడాలను భరించాలి అంటూ కొంత మంది బాధితులు ఇటీవల కాలంలో ఇరువురి జూలుం భరించలేక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసి, కేసులు పేట్టేంత వరకు వెళ్ళాయి.దీన్ని బట్టి తెలుస్తోంది వీళ్ల ఆగడాలు ఎంత తీవ్ర స్థాయిలో ఉంటాయో నని.వీళ్ల అరాచకాలు,పైశాచికత్వం నుంచి మాకు విముక్తి లభించేదెన్నోడో దేవుడా... మాకు నువ్వే కాపాడలంటూ బాధితుల డిమాండ్ చేస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల పని తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పుమంటున్నా..పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్న అవేమి తమకు పట్టవన్నట్లుగా సైలేంట్‌గా తమ పనిని ఎంచక్క కాని చేస్తున్నారు. అక్రమార్కులతో అంటకాగుతూ అందినకాడికి దొచుకొని డబ్బు మూటలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సదురు సిబ్బంది ధనదహానికి ఇటీవల చందానగర్ మాజీ డిప్యూటీ కమిషనర్ సుధంష్,అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) రాజకుమార్ లపై హైడ్రా కమీషనర్ ఏ.వి.రంగనాథ్ ఎకనామిక్స్ అఫైర్స్ వింగ్ (ఈవోడబ్ల్యూఎస్) సైబరాబాద్ పోలీసులు సిఫార్సు చేసి కేసుకు నమోదయ్యాయి.ఇంత తీవ్ర స్థాయిలో ఆరోపణలోస్తున్న అవేమీ తమకు పట్టవన్నట్లుగా లైట్ తీసుకుంటున్నారు టౌన్ ప్లానింగ్ సిబ్బంది.







**సీజ్ చేసిన భవనం బద్ధలు కొట్టి..**

గత జూలై నెలలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై ఉన్నతస్థాయిలో ఫిర్యాదు అందడంతో అప్పటి అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాజ్ కుమార్ సదురు భవనాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే సీజ్ చేశారు.ఆ తర్వాత ఏసిపి రాజకుమార్ బదిలీ అయ్యి వేరే చోట పోస్టింగ్ చేస్తున్న సమయంలో టౌన్ ప్లానింగ్ లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సీజ్ చేసిన భవన నిర్మాణ తాళాలు బద్దలు కొట్టించి అక్రమంగా చొరబడేలా ఆ భవన యజమానికి సహకరించినందుకు అతని వద్ద పెద్ద మొత్తంలో ముడుపులు డిమాండ్ చేసినట్లు తెలిసింది.ఇలా చెప్పుకుంటూ పోతే వీరి గురించి కథలు కథలుగా చెప్పుకోవచ్చు.

**తొలగించినా..ఇక్కడే తిష్ట..**

గతంలో శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ పనిచేసిన స్నేహ శబరిష్ కి కొందరు ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో విధుల నుంచి తప్పించినా.. వారి అండదండలు, రాజకీయ పలుకుబడితో యధా స్థానంలో కొనసాగుతున్నారు.ప్రస్తుత జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి ఈ విషయం తెలిసిందే ,అయినా ఎందుకో చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నట్టుంది.

**ఎమ్మెల్యే చెబితే వినాలా..?**

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై వరుస కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ వారిని పిలిచి తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు.ఐన వారి ప్రవర్తనలో మార్పులేదు.ఎమ్మెల్యే చెబితే మేం వినాలా అన్నట్లు తెలుస్తోంది.

**వేల కోట్ల ఆదాయానికి గండి...**

శేరిలింగంపల్లి జోనల్ వ్యాప్తంగా ఆయా సర్కిళ్లలో సాగుతున్న నిర్మాణాలతో జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం చేకూరాలి.కానీ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మాత్రం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతోంది.సంస్థ ఆదాయానికి ఇంటిదొంగలే గండి కొడుతుంటే జీహెచ్ఎంసీ ఎప్పటికి కొలుకుంటుంది అన్నది శేష ప్రశ్నే. సిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఇప్పటికైనా దృష్టి సారించి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఏసిపి కాశిరెడ్డి, సమ్రెడ్డి భుజంగ రెడ్డి.

**ఎల్బి నగర్,విశాలభారతి:** గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద వనస్థలిపురం ఏ సి పి పల్లె కాశి రెడ్డి , స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి ,కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి భుజంగ రెడ్డి విచ్చేసి గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బీరంగూడ రాక్ చర్చిలో క్రైస్తవ పుస్తక ప్రదర్శన

- ప్రారంభించిన క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

**పటాన్ చెరు,విశాలభారతి:** రామచంద్రపురం పరిధిలోని బీరంగూడ కమాన్ సమీపంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో బుధవారం చెన్నై రాక్ చర్చ్ అధ్వర్యంలో బ్యూటిఫుల్ బుక్స్ క్రైస్తవ పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. కూకట్పల్లి సీనియర్ పాస్టర్ ఏసు పాదం హాజరై భక్తుల నిర్దేశించి సందేశం ఇచ్చారు. లెమన్ ఎవంజలికల్ సంఘ పాస్టర్ అబ్రహం పాల్గొన్నారు. ఏసుక్రీస్తు యొక్క దివ్యమైన బోధలను మానవ హృదయానికి నెమ్మది శాంతిని కలిగించే చక్కని పుస్తకాలను ప్రదర్శనలో ఉన్నట్టు రాక్ చర్చ్ పాస్టర్ ఎం.ఏసు పాల్ తెలిపారు. బైబిల్ మరియు చక్కని క్రిస్టియన్ గిఫ్ట్ ఐటమ్స్, చిల్డ్రన్ స్టోరీ బుక్స్ ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని, కొన్ని వేల పుస్తకాలు ఆకర్షిస్తున్నాయని చెప్పారు. ఈ సదవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని పాస్టర్ ఎం.ఏసు పాల్ కోరారు.



# అరికెపూడి గాంధీది ఏ పార్టీ

- ఓసారి కాంగ్రెస్ మరో సారి బిఆర్ఎస్.
- అభివృద్ధి పేరుతో ఊసరవెల్లిలా పార్టీలు మారుస్తున్న గాంధీ.
- అరికెపూడి పై ధ్వజమెత్తిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్ పల్లి,విశాలభారతి:** శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఊసరవెల్లిలా ఎప్పటికప్పుడు అభివృద్ధి పేరుతో పార్టీలను మారుస్తూ నమ్ముకున్న నాయకులను,కార్యకర్తలను మోసం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆరోపించారు. వివేకానంద నగర్ డివిజన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ పై నిప్పులు చెరిగారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజల అండదండలతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అరికెపూడి గాంధీ పార్టీలు మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కొంతకాలంలోనే ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిఆర్ఎస్ లో చేరి రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసే కోట్లాది రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మర్చిపోయారని గుర్తు చేశారు. నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను మోసం చేయడంలో గాంధీ పేరు పెట్టుకున్న అరికెపూడి ముందు వరుసలో ఉన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీ తాను పార్టీ కండువా కప్పుకోలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని రంగారావు దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ద్వారా తాను దేవాలయం కండువా కప్పుకోవడం జరిగిందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రేవంత్ రెడ్డి ఇల్లు దేవాలయమా కండువా కప్పడానికి ఆయన పూజారా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తాను ఏ పార్టీలో లేనని ప్రతిపక్ష హోదాలో ఉన్నానని ఓ పక్క చెబుతూనే కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందుతూ ఆ పార్టీలో తాను లేనని కండువా కప్పుకోలేదని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం వెనుక అంతర్యం ఏమిటని రంగారావు ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులు హైకోర్టులో వేసిన పిల్ కు భయపడి కానీ ప్రతిపక్షంలో ఉన్నానని ఓ మీడియా సమావేశంలో చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.



# వినాయక పూజలో పాల్గొన్న బిజెపి నాయకుడు డి.నర్సింగ్ రావు

**కూకట్ పల్లి విశాలభారతి:** వివేకానంద నగర్ డివిజన్ బాగంబీర్ శాంతినగర్ లో టీం చతుర్భుజ వినాయక భక్త బృందం అధ్యక్షుడు ఎం అజయ్ ముదిరాజ్ బీజేవైఎం నాయకుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు లలిత, మాధవి మరియు స్థానికులు ప్రభాకర్ గౌడ్ అల్లం మహేష్, వెంకట్ పాల్గొన్నారు.

# సంస్కృతిని కాపాడాలి

- విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడు
- సనాతన ధర్మమే నిజమైన ధర్మం
- అందరూ బాగున్నప్పుడే సమాజం బాగుంటుంది
- సంస్కృతి సేవల అభినందనీయం
- కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, విశాలభారతి:** సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కె.పి.హెచ్.బి. పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు ఉంది. కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని కట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వదినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పద్దుల కమిటీ చైర్మన్

# ఆరెకపూడి గాంధీకి అభినందనల వెల్లువ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ) గా నియమితులైన సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరిటి వెంకట్ రావు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ అభివృద్ధికి సహకరించండి

- సిఎంని మర్యాద పూర్వకంగా కలిసిన పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్.



**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మేయర్ అమర్ సింగ్ కోరారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మేయర్ అమర్ సింగ్ కలిశారు. మేయర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమర్ సింగ్ ముఖ్యమంత్రి ని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, ఎస్ఎన్డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి , బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ సైతం ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనను వెంటనే చేపట్టాలి

- రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను స్వాగతిస్తున్నాం
- తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. కుల గణనను మూడు నెలల్లో నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేయడాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, తెలంగాణ సగర సంగం రాష్ట్ర కమిటీగా స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతుల శ్రీనివాస్ గౌడ్ కృషి అభినందనీయమని శేఖర్ సగర అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనవుతున్న అనేక కులాల ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాట మారుస్తూ కాలయాపన చేస్తూ బీసీల ను ఓట్ల కోసమే వాడుకుంటూ వదిలేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇక బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే రోజులు ఆసన్నమవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం 42% బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత ని స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం మొండి వైఖరిని వేడి హైకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా విధానాలను మార్చుకొని దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించడానికి బీసీలంతా ఏకమవడం ఖాయమని అన్నారు.



# ఐదవ రోజు గణనపయ్యకు పూజలు

- భక్తుల అన్నదానం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజిక వర్గంలో వినాయక వేడుకలు అంబరాన్ని తాకాయి. స్థానిక వాడలు,వీదుల్లో కొలువుతీరిన విఘ్నేశ్వరులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా 5వ రోజు పురస్కరించుకొని గణేష్ మండపాల దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనే స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. అనంతరం సనత్ నగర్ నియోజకవర్గం పరిది లోని న్యూ బోయ్ గూడా, ఐ.డి.హెచ్ కాలనీకి చెందిన ప్రజల పిలుపు మేరకు ఆయా ప్రాంతాల్లో కొలువుదీరిన వినాయకులను దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు.శ్రీ గణేష్ రాకతో ఐ.డి.హెచ్ కాలనికులు ఆనందంతో బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , శ్రీకాంత్ , దీపక్ ,భూపాల్ , గణేష్, నరేష్, నర్సింగ్, సూర్య ప్రకాష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ఓయూలో ముగిసిన సెల్ కల్చర్ వర్క్ షాప్

- భవిష్యత్తు అంత సెల్ కల్చర్ దే
- శాస్త్రవేత్త డా.చల్ల సురేష్


**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ టి. నవనీత్ రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (సిఎఫ్ఆర్డి) బుధవారం సెల్ కల్చర్ టెక్నాలజీపై మూడు రోజుల హ్యాండ్సఆన్ వర్షాప్ ఘనంగా ముగిసింది. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి. భీమా సెప్టెంబర్ 9 న ప్రారంభించిన విషయం తెల్సిందే. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ లోని ఐసిఎంఆర్ఎన్ఐఎన్ కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా సురేష్ హాజరై, అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడంలో మరియు ప్రపంచ స్థాయి పరిశోధన కోసం వారిని సిద్ధం చేయడానికి ఇలాంటి వర్క్ షాప్స్ దోహదపడుతుందన్నారు. ప్రాముఖ్యత వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. జి. జయశ్రీ, జీవశాస్త్రంలో వారి నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు వర్క్ షాప్ హాజరైన విద్యార్థులను అభినందించారు. వర్క్ షాప్ కన్వీనర్ అండ్ PTNR CFRD డైరెక్టర్,ఓయూ, ప్రొపెసర్ సందీప్త బూర్గుల వర్క్ షాప్ ఉద్దేశ్యన్ని వివరించారు. అత్యాధునిక పరిశోధనలో సెల్ కల్చర్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వర్క్ షాప్ సమన్వయకర్తలు, ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డాక్టర్ హమీదాబీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె శాంతి కుమారి, మెరుగైన ఉపాధి కోసం విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి అవసరం గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ యుగంలో, సెల్ కల్చర్ యొక్క ప్రాముఖ్యతను లైఫ్ సైన్సెస్ మరియు అనుబంధ విషయాలైన ఫార్మాస్యూటికల్ సైన్సెస్, బయోమెడికల్ ఇంజనీరింగ్, కెమికల్ టెక్నాలజీ మొదలైన పరిశోధకులకు వివరించారు. హైదరాబాద్ ప్రపంచానికి వ్యాక్సిన్ ఫార్మా రాజధాని కావడంతో, భవిష్యత్ పరిశోధనలో సెల్ కల్చర్ టెక్నాలజీ ఒక సమగ్ర భాగంగా ఉంటుంది. యం.ఎస్సి , బి.ఎస్సి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే, ఎంపీలు చొరవ చూపాలి

- వందే భారత్ రైలు బెల్లంపల్లి, మంచిర్యాలలో ఆపాలి

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీన నాగపూర్ నుండి సికింద్రాబాద్ కు వందే భారత్ రైలుని దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభిస్తున్నారని, దీనిని మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ లో ప్రారంభమై సేవాగ్రం, చంద్రాపూర్, బల్లార్షా, స్టేషన్లలో నిలుపుదలకు అవకాశం ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో రామగుండం, కాజీపేట లకు మాత్రమే నిలుపుదల ఇవ్వడం చాలా బాధాకరమని తెలిపారు. అదేవిధంగా, బొగ్గు గనుల నిలయం, కార్మిక క్షేత్రమైన మంచిర్యాల జిల్లాలోని మెయిన్ స్టేషన్లైనా బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్ల నుండి వేలాదిమంది కార్మికులు కర్షకులు, విద్యార్థులు మహిళలు వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు వివిధ అవసరాల రీత్యా మహానగరాలైన వరంగల్, సికింద్రాబాద్, హైదరాబాద్, లకు వెళ్తూ వస్తుంటారని, సరైన సమయాలలో రైళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొన్ని రైళ్లు వెళ్లేటప్పుడు మాత్రమే ఆపుతున్నారని, కొన్ని రైలు ఆపడం లేదని అన్నారు



# ఉపాధ్యాయునిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**వనపర్తి, విశాల భారతి::** చదువును కష్టపడుతూ కాకుండా ఇష్టంతో చదవాలని , చదివే ప్రతి విద్యార్థి మెలికలతో చదివితే సృజనాత్మకత ను పొందగలుగుతారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణితం, భౌతిక శాస్త్రం, తెలుగు వర్ణమాలతో పాటు పలు అంశాలను విద్యార్థులకు ఉపాధ్యాయుడిగా వ్యవహరిస్తూ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ నేరాలపై క్షుణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. షీ టీం ప్రాముఖ్యతలు, మహిళలపై జరుగుతున్న నేరాలపై కొత్త చట్టాల్లో ఉన్న అంశలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ ఉమాదేవి, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పట్టణ ఎస్సై జయన్న, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి ఆధ్వర్యంలో శ్రీమంతాలు

**అశ్వాపురం, విశాలభారతి:** మండలంలోని మల్లెల మడుగు గ్రామ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో బుదవారం 3 శ్రీమంతాలు,1 అక్షరాబ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సీడీపీఓ ప్రమీల, గర్భిణీ బాలింత లకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకో వాలని అన్నారు. కిషోర బాలికలకు అనిమియా వ్యాధి గురించి అవగాహనా కల్పించారు. ఆకు కూరలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్ వంటి ఆహార పద్దర్థాలు తీసుకోమన్నారు. అనంతరం కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషకార ఎక్సబిషన్ ని పరి శీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రేవతి , సూపెర్వైసోర్ ధనలక్ష్మి, సక్కుబాయ్, సావిత్రి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, నాగమణి, సాహితి, రావమ్మా, దీప్తి, గర్భిణీలు, బాలింతలు తల్లులు హాజరు అయ్యారు.



# ఎంబీబీఎస్ కు సమానంగా ఆర్ఎంపీ వైద్యం

- చోద్యం చూస్తున్న వైద్య అధికారులు
- నిబంధనలకు నీళ్ళొదిలిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

**కరకగూడెం,విశాలభారతి:** మండలంలో ప్రధమ చికిత్స అప్పటికప్పుడు ప్రాణాపాయాన్ని తప్పిస్తుం దేమో గాని ప్రాణాలను నిలబెట్టలేదు, అత్యవసర పరి స్థితులలో ఫస్ట్ ఎయిడ్ అందించి పెద్ద ఆస్పత్రులకు తరలించాల్సిన గ్రామీణ వైద్యుడు సర్వం నేనే అంటూ విర్రవిగుతున్నారూ ఏకంగా డాక్టర్ల అవతారం ఎత్తి సూదులేస్తూ.. సెలైన్లు ఎక్కిస్తున్నారూ. అవసరం ఉన్నా లేకున్నా ఇస్టాను సారం ఇంజక్షన్లు చేసి రోగి ప్రాణాల మీదికి తెస్తున్నారూ. నిత్యం జరిగే ఆర్ఎంపీల అతి వైద్యం మండల వైద్యాధికారులకు తెలిసిన మామూలే అన్నట్టుగా వదిలేస్తున్నారు. చిన్న చిన్న మీటింగులు పెట్టి బుజ్జగింపులతో ముగిస్తున్నారు తప్ప చర్యలు తీ సుకున్న పాపాన పోలేదు. ఏజెన్సీలో ఏమాత్రం చీమ కుట్టిన ఆర్ఎంపీల వద్దకు పరుగులు పెడుతున్న అమాయక ప్రజలకు అపాయాన్ని తెచ్చి పెడుతున్నా రు. ఉన్నవి లేనివన్నీ చెప్పి అందిన కాడికి దోచుకుని పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేస్తూ కమిషన్లు దండుకుం టున్నారు. గిరిజన నివాస ప్రాంతమైన కరకగూడెం మండలంలో గ్రామ గ్రామాన పుట్టగొడుగుల్ల పుట్టుకొ చ్చిన ఆర్ఎంపి, పిఎంపీల ఆగడాలపై కనీస నిఘా పెట్టని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిమ్మకు నీరే తిన్నట్టు వ్యవహరిస్తుండడంతో పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. తిలాపాపం తలా పిరకడు అన్నట్టుగా వైద్య అధికారులకు ఆర్ఎంపీల నుండి అమ్యాన్యా లు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. మండలంలో విచ్చలవిడి వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే కన్నెత్తి చూడని జిల్లా వైద్యఆ రోగ్య శాఖ తీరు ఆరోపణలను బలపరుస్తున్నాయి. బోర్డు పెట్టి బెడ్లు వేసిన, మెడికల్ మందులు సొంతంగా అమ్ముకున్న అవసరం ఉందో లేదో తెలియకుండానే రక్త పరీక్ష కేంద్రాలకు పరుగులు పెట్టిస్తున్న నాకెందు కులే అనుకునే అధికారులు ఉన్నంతవరకు ఆర్ఎం పీల ఆగడాలకు అడ్డు అదుపు ఉండదనే చెప్పడంలో సందేహం లేదు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తీరు మార్చుకొని ఆర్ఎంపీలకు అడ్డుకట్ట వేయకుంటే మరింతమంది కొత్త డాక్టర్లు పుట్టుకు రావడం ఖాయమని అన్నారు.



# ప్రజలకు శాంతి భద్రతలో భాగంగా డీజేలకు నో పర్మిషన్

**నర్సింహులపేట, విశాలభారతి:** తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ సూచనల మేరకు డీజే యజమా నులకు వినాయక నీమర్జనానికి డిజె సౌండ్ లకు ఎటువంటి అనుమతి లేదని సూచించారు డీజే సౌండ్స్ పెట్టినచో యజమానులపై చట్టరీత్యమైన చర్యలు తీసు కుంటామని మరియు డీజే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వినాయక నీమర్జనంలో ఎటువంటి అవాం చిక సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ మరియు తొర్రూర్, దంతాలపల్లి నెల్లికుదు రు, పెద్ద వంగర నరసింహుల పేట ఎస్ హెచ్ ఓలు పాల్గొన్నారు.

# క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి
- సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయండి




**ఆలేరు, విశాలభారతి:** ఐఎఫ్ టి యు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు రెండు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ల ఆధ్వర్యంలో,కేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వి ధానాలను, ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లు, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సం స్థలను ప్రైవేట్ పరం చేయడం,లాభాల్లో ఉన్న వాటన్నిం టిని అమ్మివేయడంను ఆపాలని,కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్,స్కీం వర్కర్ లను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలన్నారు. హమా లీ,ఆటో అండ్ మోటారు వర్కర్ లకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని,భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని,భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ను ఇన్స్రెన్స్ సంస్థలకు అప్పగించవద్దని, రాష్ట్రంలో 73 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ రంగ జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న ఛలో హై దరాబాద్ కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర నరేంద్ర మోడీ మూడవసారి అధి కారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పడం అత్యంత దుర్మార్గమని,ఇది కార్మిక వ్యతిరేక చర్య అని,బ్రిటీష్ వలస వాద చట్టాలను సవరించి పౌరులకు న్యాయం చేస్తామనే పేరుతో అంతకంటే ప్రమాదకరమైన మూడు క్రిమినల్ చట్టాలను జూలై 1 నుండి అమలుకు పూనుకున్నదని, మూడు క్రిమినల్ చట్టాలు అమలుతో దేశంలో పౌర,ప్ర జాస్వామిక స్వేచ్చను,హక్కులను కాలరాస్తూ,పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిపై ప్రయోగించడమే ఈ మూడు క్రిమినల్ చట్టాల సారాంశమని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, ఆలేటి వెంకటేష్, గుండె కుమార్,మైల నాగరాజు, గంగాధరి మల్లేష్ పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణేష్ నవరాత్రోత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు, నేతలు
- జోరుగా సాగుతున్న అన్నదానం కార్యక్రమాలు

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు నియోజ కవర్గంలో గణేష్ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా కొనసాగుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గణనా ధులకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదానం కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. భజనలు, భక్తి పాటలతో పట్టణాలు, పల్లెలు పరవ శించిపోతున్నాయి. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు వినాయక మండపాలను దర్శిం చుకుని, గణనాధునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బుధవారం

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సి పల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభిం చారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, దాసు తదితరులు పాల్గొన్నారు.

**గణనాథులను దర్శించుకున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి..**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భారతి నగర్ డివిజన్ పరిధిలో కొలువుదీరిన గణనాథు లను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఎంఐజి కాలనీ, బీపార్క్, ఓల్డ్ ఎంఐజిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపలను వారు సందర్శించి వినాయకులను ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కా ర్యక్రమంలో పాల్గొన్నారు.





# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

**వనపర్తి , విశాల భారతి::** వినాయకుడి నవరాత్రుల సందర్భంగా పోలీస్ శాఖ పకడ్బందీగా బందోబస్తు ను ఏర్పాటు చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వినాయకుని నిమజ్జనం , వినాయకుడి శో భయాత్రకు వెళ్లే మార్గాలన్నీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంట, కొత్త బస్టాండ్, పాలిటెక్ని క్ కళాశాల, రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌరస్తా, చింతల హనుమాన్ రోడ్డు ప్రాంతాలతో పాటు నల్లచెరువు లో జరిగే వినాయక నిమజ్జనాల కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ శాఖ ఆదేశాలను అనుసరిస్తూ ఉత్సవ కమిటీ సభ్యులు, ని ర్వాహకులు నడుచుకోవాలని సూచించారు. వినాయ కుని శోబయాత్రకు వెళ్లే సమయంలో వీడియో , సిసి కెమెరాలను మానిటరింగ్ చేస్తుండాలని అధికారుల కు ఆదేశించారు. చెరువు వద్ద గజా ఈతగాలను, క్రేన్, పలు సదుపాయాలను గురించి అధికారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవంతరాలు జరగకుం డా చర్యలు తీసుకోవాలని, దీంతో పాటుగా నిమజ్జ నం సందర్భంగా డిజె సౌండ్ సిస్టలు బాణాసంచాలు కాల్చడం నిషేధించడం జరిగిందని మీరందరు గమ నించాలని సూచన చేశారు. చట్టానికి లోబడి నడుచు కోవాలని చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిఈ యూనిస్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూష ణం, పట్టణ ఎస్సై జయన్న తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విధివిధానాలను తూచా తప్పొద్దు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, విశాల భారతి::** భూసేకరణ చేసేటప్పుడు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ విధి విధానాలను తూ.చ తప్పకుండా అనుసరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.జిల్లాలో భూసేకరణ చేసేటప్పుడు రెవెన్యూ అధికారులకు ఎదురవుతు న్న ఇబ్బందుల దృష్ట్యా భూసేకరణ చేసేటప్పుడు అనుసరించాల్సిన విధి విధానాలను పునఃశ్చరణ చేసుకొని సందేహాలు నివృత్తి చేసుకునేందుకు అనుభవజ్ఞులైన రిటైర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్ ద్వారా రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇప్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్. ఐ.సి హాల్లో జిల్లా భూసేకరణ ప్రతేక అధికారి, ఆర్డీఓ వారి సిబ్బంది, తహశీల్దార్లకు రిటైర్డు అధికారి మనోహర్ భూసేకరణ పై ప్రజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చేసే టప్పుడు చాలా సమస్యలు ఎదురవుతుంటాయి, కోర్టు చిక్కుల్లో పడతారు అందువల్ల ప్రభుత్వ విధి విధానాలను తూ.చ తప్పకుండా అమలు చేయడం పై అవగాహన కల్పించారు. పి.ఎన్, పి.డి, అవార్డు లు పాస్ చేసేటప్పుడు 2013, 2017 యాక్టు తో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు, డేమోలు తప్పకుండా అనుసరించాలని మనోహర్ రెవెన్యూ అధికారుల ను వివరించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ ...ప్రాజెక్టులు, రోడ్లు ఇతర అంశాలకు భూసేకరణ చేయాల్సి వస్తూనే ఉంటుందని, భూసేక రణ చేసేటప్పుడు అనుసరించాల్సిన విధి విధానాలు అమలు సరిగ్గా ఏవిధంగా అమలు చేయాలి అనేది ఎంతో అనుభవం ఉన్న రిటైర్డు అధికారి మనోహర్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. పిలిచిన వెంటనే సమయం కేటాయించి తన అమూల్యమైన అనుభవాన్ని సలహాలు సూచనలు ఇచ్చినందుకు కలె క్టర్ ధన్యవాదాలు చెప్పారు. మనోహర్ ను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ వెం కటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం

- బ్రిడ్జి లోకి నీళ్లు చేరితే బయటకు రాని గ్రామస్తులు
- 7 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న గ్రామస్తులు

**ఆలేరు, విశాలభారతి:** మండలం బాహుపేట గ్రామం లో 2017 వ సంవత్సరంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ నేటికీ 7.సంవత్సరాలు గడుస్తున్నా పని పూర్తి చేయలేదు వర్షా కాలం వస్తే బ్రిడ్జి లోకీ నీరు చెరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది గడిచిన వానాకాలంలో ఓ పెళ్లి కీ వెళ్లిన గ్రామస్తులు తిరిగి వస్తు న్న క్రమంలో బ్రీడ్జి లోకీ నీరు చేరడం తో కారు నీటిలో మునిగిపోయింది. అరచేతిలో ప్రాణాలు చేత పట్టుకుని వారు చాక చాక్యంతో కారును నీటిలోనే వదిలేసి వారు బయట పడ్డారు ఇంతటి అనర్దాలు జరుగుతున్న సదరు కాంట్రాక్టర్ పనిని ముందుకు జరపడం లేదు ఈ బిడ్జి గుండా బాహుపేట మాసాయిపేట కాచారం సాదువె ల్లి పెద్ద కందుకూరు కుమ్మరి గూడెం యాసోజీగూడెం తాళ్లగూడెం గ్రామాలు రాక పోకలు కొనసాగిస్తాయి ఇప్పటి కైనా కాంట్రాక్టర్ వెంటనే స్పందించి పనిని పూర్తి చేయవలసిందిగా గ్రామస్థులు కోరుకుంటున్నారు.



# రాష్ట్రస్థాయి ఉత్తమ పీజీ హెచ్ఎం అవార్డు గ్రహీతకు సన్మానం

**ఆర్మూర్ విశాల భారతి** రాష్ట్రస్థాయిలో ఉత్తమ పిజి హెచ్ఎం అవార్డు గ్రహీత ఆలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. నరేందర్ ను బుధవారం ని జామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టరేట్లో ఘనంగా శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడు నరేందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని వసతులు కల్పిస్తాం

- ఆర్డిఓ రాజ గౌడ్



**ఆర్మూర్, విశాల భారతి** గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని బుధవారం ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో సెప్టెం బర్ 17న మొదలయ్యే గణేష్ శోభాయాత్ర, నిమజ్జో త్సవం భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. గణేష్ నిమజ్జనానికి మామిడిపల్లి చెరువు, గుండ్ల చెరువు, పెర్కిట్ చెరువు, కోటర్మూరు చెరువుల వద్ద నాలుగు పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. భారీకేడ్లు, విద్యుత్ లైటింగ్, క్రేన్లు, టెంట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రోడ్లను మర మ్మత్తులు చేసి గుంతలను పూడ్చి వేశారు. నిమజ్జనం జరిగే రోజున అధికారులుఅందుబాటులో ఉంటారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించవద్దని కోరారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**శాలిగౌరారం,విశాలభారతి:** చిత్తలూరు గ్రామానికి చెందిన బాసాని శీను ఎద్దు వంగమర్తి కి పోయే దారిలోని కాటమయ్య గుడి దగ్గర కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు బాసాని శీను తెలిపారు. ఈ సం దర్భంగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీను ఎద్దు చనిపో వడంతో కన్నీరు మున్నీరు అయ్యారు. ఎద్దు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని తమను ప్ర భుత్వం ఆదుకోవాలని శీను తమ ఆవేదనను వ్యక్తం చేశాడు.



# విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి భద్రయ్య

**మణుగూరు, విశాలభారతి:** విద్యార్థులు చదువు తోపాటు క్రీడారంగంలో కూడా రాణిస్తే జీవితంలో తొందరగా స్థిరపడడానికి అవకాశం ఉంటుందని అందరూ ఆ విధంగా ప్రయత్నించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి భద్రయ్ కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు బిఎ ప్రథమ సంవత్సరం విద్యా ర్థి పి. పాండురాజు తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ లో 53 కేజీల విభాగంలో బెంచ్ ప్రెస్ లో ప్రథమ స్థానాన్ని పొందిన సందర్భంగా విద్యార్థిని ఘనంగా సన్మానించా రు విద్యార్థినినీ కళాశాల అధ్యాపకులు అభినందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ మేడ్చల్ జిల్లా బాలానగర్ లో రాష్ట్రస్థాయి ఒలం పియాడ్ నిర్వహించడం జరిగిందని అందులో బెంచ్ ప్రెస్ లో మన డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రథమ స్థానం సంపాదించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు క్రీడ ల్లో భాగస్వాములు అయితే ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా త్వరగా స్థిరపటానికి అవకాశం ఉంటుందని కాబట్టి విద్యార్థులు అందరూ తమకు నచ్చిన క్రీడల పట్ల ఆసక్తి ని ప్రదర్శించి యూనివర్సిటీ గేమ్స్ నందు, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి వివిధ రకాల పోటీలలో భాగస్వాములై విజయం సాధించాలని కోరారు. పారా ఒలంపియాడ్ నేషనల్ పోటీలకు సిద్ధమవుతున్న పి.పాండురాజుకు కళాశాల అన్ని రకాలుగా సహాయ సహకారాలు అం దిస్తుందని తెలిపారు. అత్యంత మానసిక ధైర్యంతో వైకల్యం అధికమించి క్రీడల్లో రాణిస్తున్న పాండురాజు మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పాండురాజుకు జరిగే సన్మానం విద్యార్థులకు ఎంతో ప్రేరణ కలిగిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డి. భద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాలియా, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాం బమూర్తి, రామ తిరుపతి, బూర్గుల సతీష్ , లక్ష్మణ్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**కోదాడ, విశాలభారతి:** మునగాల గ్రామ రెవిన్యూ శివారులో గల సర్వే నెంబర్ 490 ప్రభుత్వ భూమిపై హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ మునగాల గ్రామ రెవిన్యూ శివారులో గల సర్వే నెంబర్ 490 ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ భూమిపై ఎవరు అయినా అక్రమిస్తే చట్ట ప్రకారం తగు చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం

**కోదాడ, విశాలభారతి:** రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాధవరం సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు. సీజనల్ గురించి అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను బాలింతలను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు, ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. సిబ్బంది ఉండి వ్యాధులు రాకముందే ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని కోరారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఫైలేరియా, డయేరియా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, శిరీష, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, ఆశ వర్కర్లు రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలవడంపై హర్షం

- జిల్లా ఎస్పీ

**వనపర్తి, విశాల భారతి::** మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ శాఖలో పనిచేసిన తోటి సిబ్బంది ఆర్థికపరంగా అండగా నిలవడం విశేషం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాసులు అధిక రక్తపోటుతో ఇటీవల మరణించడం జరిగిందని, వారి కుటుంబానికి అండగా తోటి పోలీస్ సిబ్బంది మానవీయతతో లక్ష 16 వేల రూపాయలను మృతి చెందిన కుటుంబానికి ఆర్థికంగా అందించడం పట్ల జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీస్ సిబ్బందిని అభినందించారు. మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ తో పాటు అండగా నిలిచిన కొందరు పోలీస్ సిబ్బందితో కలిసి ఆ కుటుంబానికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేస్తున్న కుటుంబంలోనే ఒక్కరు కూలిపోయిన వారికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. మృతి చెందిన కానిస్టేబుల్ శ్రీనివాస్ కు శాఖ పరంగా వచ్చే బెనిఫిట్స్ అన్ని త్వరలోనే అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మత భేదాలకు అతీతుడు తాను

**పినపాక, విశాలభారతి:** సమర్థ సద్గురు సాయిబాబా చెప్పినట్టు దేవుడు ఒక్కడే అని మానవత్వమే మతం అని శ్రీకృష్ణుడు భగవ్గీతలో చెప్పినట్టు ప్రేమతోనే తన జీవితంలో ఆచరిస్తూ, నేటి సమాజానికి సమతాభావాన్ని ఏ రూపంలో ఉన్న దేవుడు ఒక్కడే అన్న సత్యాన్ని రుజువు చేసి చూపిస్తున్నాడు ఏడూల్ల బయ్యారం గ్రామానికి చెందిన యువకుడు పాషా. వివరాలలోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో వర్తక సంఘం వ్యాపారులు వినాయక చవితిని పురస్కరించుకొని వ్యాపారుల ఆధ్వర్యంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. కాగా బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాది సంఖ్యలో భక్తులందరూ వినాయక స్వామి వారికి పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా బయ్యారం క్రాస్ రోడ్ లో చికెన్ వ్యాపారం నిర్వహిస్తున్న, పాషా అనే యువకుడు కుల, మత భేదాలకు అతీతంగా తాను అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరి విస్తరాకులు తాగిన నీళ్ల గ్లాసులను తీసి, ఆ మండపం చుట్టూ పరిశుభ్రంగా చీపురుతో ఊడ్చి, సర్వసమతా భావాన్ని చాటాడు. ఏ రూపంలో ఉన్న దేవుడు ఒక్కడేనని నిరూపించాడు యువకుడు పాషా, ఇదే కాదు గతంలోనూ కరోనా విజృంభిస్తున్న సమయంలో, ఎంతోమంది బాధితులకు తన వంతు సహాయం అందించాడు. కులం మతం అనే విభేదాలతో కొట్టుకొని చచ్చే మనుషులకు పాషా జీవితం, అతని మానవత్వం ఒక గుణపాఠం కావాలని మానవతా వాదులు ఆకాంక్షించారు.

# రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్,
- జిల్లా ఎస్పీ

**సూర్యాపేట, విశాల భారతి** సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద ఖమ్మం వైపు వెళ్ళే హైవే జంక్షన్ ను, రాయినిగుడెం వద్ద యూ టర్న్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్ ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ బుధవారం ఎఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ రవి, రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, ఎస్ ఐ బాలు నాయక్ లతో కలిసి పరిశీలించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు యొక్క స్థితిగతులు, లోపాలను పరిశీలించారు. తరచుగా జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలపై చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలని నిరోదించాలని రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు పోకుండా చూడాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు. స్థానికులతో మాట్లాడి అవగాహన కల్పించాలి అన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దు అని, రైతులు అప్రమత్తంగా ఉండాలని, జాతీయ రహదారుల సంస్థ, గుత్తేదారు సంస్థ అధికారులతో కలిసి లోపాల సవరణపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనదారులు ప్రయాణ సమయంలో రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, వెనకాల వచ్చే వాహనాలు, ముందు వెళ్ళే వాహనాలను గమనిస్తూ వెళ్ళాలి అన్నారు.





## పిహెచ్ డి పట్టా పొందిన జీవన్ కుమార్

**మరిపెడ, విశాలభారతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఖమ్మం రూరల్ మండలం, ఎం. వెంకటయపాలెం చెందిన కందుల నరసింహారావు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పి హచ్ డి డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ నర్సింహారావు పీహెచ్డీ పరిశోదనల థీసిస్ ను "స్టడీ అఫ్ డిస్పర్సీవ్ బిహేవియర్ ఆఫ్ వేవ్స్ అండ్ వైబ్రేషన్స్ ఇన్ డిఫరెంట్ ఎలాస్టిక్ సాలిడ్స్" అనే అంశం పై సమర్పించారని తెలిపారు. వారు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె. సోమయ్య గారి పర్యవేక్షణలో తన పరిశోదనను విజయవంతంగా పూర్తి చేశారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింహారావును ప్రిన్సిపాల్ టీ. జీవన్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్.యం.సుబ్రహ్మణ్యం, సహాయ ఆచార్యులు డాక్టర్.జి. వెంకయ్య, డి.వెంకటరమణ, డాక్టర్ సేత్రం,బి. సురేంద్ర రెడ్డి ఇందిర,మేఘన, డాక్టర్ జి.వరలక్ష్మి, వెంకన్న, లక్ష్మణ్, రవి మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.



## వి.వి ప్యాట్ ల మరమ్మతుల కోసం తరలింపు

**వనపర్తి, విశాల భారతి::** ఆర్డీఓ కార్యాలయం సమావేశ హాల్ (తాత్కాలిక గోదాం) లో భద్రపరచిన వివి ప్యాట్ లు, కలెక్టరేట్ రూమ్ నెంబర్ 33 లో భద్రపరచిన అదనపు, శిక్షణ నిమిత్తం వాడిన ఈ.వి.యం లను వనపర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన శాశ్వత ఈ.వి.యం గోదాంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం అదనపు కలక్టర్ (రెవెన్యూ ) యం. నగేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న తాత్కాలిక గోదాంను తెరచి అందులో ఉన్న వి.వి.ప్యాట్ లను తరలించేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా రిపేరులో ఉన్న ఒక కంట్రోల్ యూనిట్, 9 వివి ప్యాట్ లను రిపేరు చేయించే నిమిత్తం హైదరాబాద్ లోని ఈ.సి. ఐ.ఎల్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు కిషన్ , చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి.జె.పి నుండి బి.కుమారస్వామి, భారస నుండి సయ్యద్ జమీల్ , సి.పి.యం. నుండి పరమేశ్వర చారి, టిడిపి నుండి కే. శంకర్ తదితరులు ఉన్నారు.



## నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

- బిఆర్ యస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు పెరుమాళ్ళ సతీష్

**పాలకీడు, విశాలభారతి:** వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు పేరుమల్ల సతీష్ డిమాండ్ చేశారు. పాలకీడు మండలంలోని వరదల వల్ల నష్టపోయిన వివిధ పంట పొలాలను సందర్శించి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. పంటలు పండాలని చాలా నమ్మకంతో రైతులు నాట్లు వేసుకుంటే అకాల వర్షాల వల్ల పంట పొలాలు అన్ని కొట్టుకొని పోయినాయి. పొలంలోని ఇసుకమేటలు ఏర్పడ్డాయి. కావున ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంట పొలాలను గుర్తించి ప్రతి ఎకరాకు పంట నష్టం కింద 15000 రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మంద నాగయ్య, కరుణాకర్,పున్నయ్య, దాసు, నవీన్, రాము, ధర్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని పూజాలో పాల్గొన్న బండి రమేష్ ఎసిపి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి విశాలభారతి:** భారతీయ సనాతన ధర్మం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ వన్ సిటీలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద మంగళవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎసిపి శ్రీనివాసరావు కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వరావు, నాయకులు వెంకట్రావు, శివ చౌదరి,బచ్చు మల్లి తదితరులు పాల్గొన్నారు

## మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం హర్షనీయం

- తెలుగు వర్సిటీకి సోమనాథుని పేరు పెట్టాలి
- సోమనాథ కళా పీఠం డిమాండ్




**పాలకుర్తి, విశాలభారతి:** తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ పేరును మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టుతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని జనగామ జిల్లా పాలకుర్తిలోని సోమనాథ కళా పీఠం బుధవారం ఒక ప్రకటనలో స్వాగతించింది. ఇదే స్ఫూర్తితో తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి, సామాజిక విప్లవ కవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళాపీఠం బాధ్యులు వీరమనేని వెంకటేశ్వర్ రావు, శంకరమంచి శ్యాంప్రసాద్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మినారాయణ, ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, మామిండ్ల రమేష్ రాజా, రాపాక విజయ్, రాపాక రమేశ్, బజ్జూరి వేణుగోపాల్, రాపోలు వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య, మేరుగు మధుసూదన్, గూడూరు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు.



## గుడిమాల్ల తరుణ్ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

**కురవి, విశాలభారతి:** ఇటీవల తండ్రి, నానమ్మను కోల్పోయిన గుడి మల్ల తరుణ్ కుటుంబ దీన పరిస్థితి చూసి చలించిన కురవి స్థానికుడు కొండ ఉపేందర్ తండ్రి వీరయ్య,ఆ కుటుంబానికి ఎంతోకొంత తనవంతుగా సహాయం చేయాలనుకుని, ముందుకు వచ్చి కుటుంబానికి 25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు తన సొంత ఖర్చులతో ఆ కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబాన్ని పరిస్థితులను తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించారు. తరుణ్ తండ్రి భద్రయ్య,నానమ్మ మల్లమ్మ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఇంత చిన్నతనంలోనే తరుణ్ కి ఎంత కష్టం వచ్చిందంటూ బాధపడ్డారు.తరుణ్ కుటుంబికులు నిత్యవసర సరుకులు అందజేసిన దాత ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్, మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్



**తొర్రూరు, విశాలభారతి:** ఎస్టీయూ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్ ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. హరిపిరాల హైస్కూల్లో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా ఖాళీ అయిన మండల ప్రధాన కార్యదర్శి పదవి స్థానంలో తొర్రూరు మండలంలోని హరిపిరాల ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గుంటక శ్రీనివాస్ ను నియమించినట్లు తెలిపారు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్టియు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు, ఈ సందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి గుంటుక శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.




## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

- మత్తు మందులు సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**తుంగతుర్తి, విశాలాభారతి:** జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గంజాయి డ్రగ్స్ మత్తుమందులు సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరించనున్నామని తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థినీ విద్యార్థుల అవగాహన సదస్సులోపాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి, గుట్కా ,మత్తుమందులు వాడకం అమ్మకంపై ఉక్కు పాదం మోపునున్నామని విద్యార్థులు యువకులు, వాటికి బానిసలు కారాదని వాటి వల్ల వారి జీవితాలు నాశనమవుతాయని అన్నారు .అలాగే సెల్ ఫోన్లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని మంచి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .సైబర్ నేరగాళ్ల వల్ల మోసాలకు గురికా వద్దని అన్నారు. బ్యాంకు ఖాతా ,ఏటీఎం కార్డు వివరాలు ,ఓటీపీ వివరాలు ఇతరులకు ఎవరికీ తెలియని ఇవ్వవద్దని తెలిపారు. మెసేజ్ ల ద్వారా వచ్చే బ్లూ లింకులలో వివరాలు ఇతరులకు తెలుపవద్దని అన్నారు .వ్యక్తిగత సమాచారం ఏటీఎం పిన్ నెంబర్లు, బ్యాంకు వివరాలు బహిర్గతం చేయవద్దని వ్యక్తిగత ఫోటోలను డీపీలలో ఉంచరాదని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్ ,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సహదేవ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య ,గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**తొర్రూర్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని పదకొండవ వార్డు సమీపంలో గల ఎస్ వివెన్ రోడ్డు లో రజక యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు లొంక శ్రీకాంత్, యూత్ ఆధ్యక్షులు చింతల రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన గణనాథుని వద్దకు ముఖ్య అతిథులుగా పదకొండ వార్డు కౌన్సిలర్ కర్నె నాగజ్యోతినాగరాజు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్, బొమ్మరబోయిన రాజేందర్ హాజరై పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి రజక యువజన సంఘం వారు రెగ్యులర్ గా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందులో భాగంగా బుధవారం వారు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మానవసేవయే మాధవ సేవగా భావించి తమ సేవా తత్పరతను చాటుకోవడం భక్తి భావాన్ని పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా అన్ని దానాలలో కెల్లా అన్నదానాన్ని మించిన దానం లేదని, సర్వ విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు ప్రముఖ శ్రేష్టుడు వినాయకుడని అన్నారు. ఇతిహాసాలు పురాణాలలో పార్వతీ పరమేశ్వరులు వినాయకుడు కుమారస్వామిలకు లోకాలను చుట్టి ఎవరు ముందుగా వస్తే వారికి పూజలో ప్రథమ స్థానం కల్పిస్తామని పరీక్ష పెట్టడంతో కుమారస్వామి లోకాలను చుట్టి వెళ్లేందుకు వెళ్లగా వినాయకుడు తల్లి దండ్రులైన పార్వతీ పరమేశ్వరుల చుట్టూ ప్రదక్షిణ చేసి ఏ పూజ చేయాలన్న ఆది దేవుడు పరమ శ్రేష్టుడు సర్వవిఘ్నాలను తొలగించే ఆదిదేవుడు వినాయకుడికే ప్రథమ పూజ స్థానం దక్కిందని తల్లిదండ్రుల గొప్పతనాన్ని దైవభక్తిని నిరూపించిన ఘనత వినాయకుడిదేనన్నారు. సుమారు వెయ్యి మంది భక్తులు హాజరై ఈ మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి వినాయకుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు చింతల రాజు,సందీప్,ఓరుగంటి ప్రవీణ్, లొంక రాజు, మడిపేద్ది ప్రవీణ్, చింతల ఉపేందర్, మధు, వినయ్, పైండ్ల సాయి వివేక్, సాయికుమార్, తంగళపెల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.





## తోషిబా పరిశ్రమలో సిఐటియు నాలుగో సారి గెలుపు

- బిఎంఎస్, ఐఎన్ టియుసి కూటమిపై 404 ఓట్ల మెజార్టీతో విజయం
- భారీ మెజార్టీతో గెలిపించిన తోషిబా కార్మికులకు ఈ విజయం అంకితం
- పరిశ్రమ కార్మిక సంఘం అధ్యక్షులు మల్లికార్జున్
- పరిశ్రమలో కార్మికుల భారీ విజయోత్సవ ర్యాలీ
- పటాన్ చెరులో సంబురాలు చేసుకున్న కార్మికులు

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం శివారులో గల తోషిబా పరిశ్రమలో బుధవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు నాలుగో సారి విజయ దుందుభి మోగించింది. సిఐటియు తరపున సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పరిశ్రమ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు మల్లికార్జున్ బరిలో నిలవగా బిఎంఎస్, ఐఎన్టీయూసీ కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచిన సిఐటియు ముందు నిలువలేకపోయింది. పరిశ్రమలో మొత్తం 1143 ఓట్లకు గాను, మొత్తం ఓట్లు పోలవగా అందులో 21 ఓట్లు చెల్ల లేదు. ఐఎన్టియుసికి 359 ఓట్లు రాగా, సిఐటియుకి 763 ఓట్లు వచ్చాయి. ఐఎన్ టియుసి పై సిఐటియు అధ్యక్షులు మల్లికార్జున్ 404 ఓట్ల భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో కార్మికులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పటాన్ చెరు పట్టణంలో కార్మికులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఐటియు ఎర్రజెండాను భారీ మెజారిటీతో గెలిపించిన తోషిబా కార్మికులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు చెప్పారు. కార్మికులకు ఇచ్చిన హామీలన్నిటిని రాబోయే రోజుల్లో నెరవేర్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్ని యూనియన్లు కూటములుగా ఏర్పడిన, ఎన్ని ఎత్తులు పన్నిన కార్మికుల విజయం ముందు బోసిపోయాయన్నారు. సీఐటీయును నాలుగవసారి భారీ మెజారిటీతో గెలిపించిన కార్మికులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రాజయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంతరావు. నాయకులు, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## గణేష్ మండపం వద్ద అన్నదాన సత్రం

**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండల కేంద్రంలోని లిటిల్ కింగ్ గణేష్ మండపం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లోలం మహేందర్ సవిత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహేందర్, సురేందర్, వినయ్, రాహుల్, రోషన్, మహేష్, భరత్, రమేష్, లక్ష్మణ్, రవి, తేజ, రాకేష్, నితిన్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని తీవ్రంగా గాయపరిచిన కోతులు

- కోతుల భీభత్సంతో ప్రజలు ఆందోళన





**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల వ్యాప్తంగా కోతులు బీభత్సం సృష్టిస్తూ హడలెత్తిస్తున్నాయి. కుక్కల బాధ భరించలేక పోతున్నాము అంటే వాటికి మించి కోతుల భయమే ప్రజలను వెంటాడుతోంది. దేవరుప్పుల మెయిన్ రోడ్ లో నివాసం ఉంటున్న మారోజు నరేష్ రేఖ దంపతుల కుమార్తె సాన్వి అనే చిన్నారిని బుధవారం కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చికిత్స నిమిత్తం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ఇంజక్షన్లు వేయించారు. ఈ విధంగానే మండల కేంద్రంలోని మిగతా గ్రామాలలో కూడా కోతుల బెడద తీవ్రంగా ఉన్నది. మహిళలు చిన్నారులు ప్రజలంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇంటి తలుపులు వేయడం మరిచారో ఇక అంతే సంగతులు కోతులు ఇళ్లలోకి చొరబడి వంట సామాగ్రి దుస్తులు ఆహార పదార్థాలు చిందర వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి భయపడుతున్నారు. రోజువారిగా కిరాణం వెళ్లి సామాను తెచ్చుకోవడానికి రహదారిలో వెంటపడి గుంజుకుంటున్న వైనం. గత సంవత్సరంలో ఏల సురేందర్ అనే నాయకులు స్వచ్ఛందంగా కోతులను అడవి ప్రాంతాలకు తరలించారు. గ్రామపంచాయతీ అధికారులు,మండల అధికారులు ప్రభుత్వం స్పందించి కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని దేవరుప్పుల మండల ప్రజలు కోరుతున్నారు.



## గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో శ్రద్ధ వహించాలి

- వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్

**సూర్యాపేట,విశాలభారతి** గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్అన్నారు. బుధవారం బాలెంల సెక్టార్ 12వ వార్డు పిల్లలమర్రి అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లు సోమగాని రమణ, సుజాత,ఏర్పుల సలోమిల ఆధ్వర్యంలో బుధవారం పోషణ వారోత్సవాలను పురస్కరించుకొని పోషకాహార విలువలపై గర్భిణీమహిళాలకు, బాలింతలకు, చిన్నారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ పాల్గొనిమాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంమని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు,మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవడం వలన రక్తహీనత లేకుండా సుఖప్రసవము అవుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం వలన వారికి ఎలాంటి అనారోగ్యం వచ్చిన పూర్తి అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధతో , సమతుల్య ఆహారం ఇస్తూ వారికి అదనంగా ఒక గుడ్డు, 100 ఎంఎల్ పాలు, మురుకులు, పప్పు,బాలామృతం ప్లస్ ఇచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు, ప్రతినెల పిల్లల బరువులు తీయించుకొని వారి గ్రోత్ ను తెలుసుకోవాలని తల్లులకు తెలిపారు. విటమిన్లు మినరల్స్ అన్ని రకాల పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప, శ్రీదేవి, సూపవైజర్స్ చంద్రిక,జ్యోతి, వీరమ్మ,పోషణ అభ్యయాన్ కో ఆర్డినేటర్ ఝాన్సీ ఆయాలు మల్లమ్మ మౌనిక స్వరూప గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



## మేడిగడ్డ కత్వా బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆమనగల్లు విశాలభారతి ::** అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ,శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీల మధ్య నిర్మిస్తున్న కత్వా వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం మండలం పంచాయతీ రాజ్ ఏ.ఈ అభిషేక్ , గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కత్వా వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా వెళ్ళటానికి రహదారిపై మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. విజయ్ కె.ఎన్.ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, సేవాదళం నాయకుడు బాబా, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్.,సిద్దు నాయక్.,దేవేందర్.,హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

**బాధితులకు చెక్కులు పంపిణీ:**


అమనగల్లు మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలి నష్టపోయిన బాధితులకు బుధవారం అమనగల్లు మండల తహసీల్దార్ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ లలిత తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఇళ్లు బాగా దెబ్బతిన్న మంగళపల్లి, పోలేపల్లి,అమనగల్లు మున్సిపాలిటీ గ్రామాలకు చెందిన నాగిళ్ళ అంజమ్మ, అమృత,కాసోజు అంజయ్య,గుర్రం.బుచ్చయ్య, గుమ్మల రాములమ్మ 5 మంది బాధితులకు ఒక్కొక్కరికి మూడు వేల రెండు వందల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## హిందూ యూత్ గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ 6వ వార్డులో గల హిందూ యూత్ గణేష్ మండపం వద్ద బుధవారం ప్రత్యేకంగా యూత్ క్లబ్ ప్రతినిధులు పూజలు నిర్వహించారు. గణేష్ యూత్ మండపం క్లబ్ ప్రతినిధి కొప్పెల అచ్యుత్ రెడ్డిలౌక్య దంపతులు వేద పండితుడు రాజు మంత్రోచ్చరణల మధ్య కాలనీవాసుల సమక్షంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో పెర్కిట్ కొటార్ మూర్ వాసులకు స్వామివారి అన్న ప్రసాదాలను అందజేశారు. హిందూ యూత్ క్లబ్ సభ్యులు గత 27 సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ యూత్ క్లబ్ ప్రతినిధులు, కాలనీలోని మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసుల శ్రమధానం



**సైదాపూర్ ,విశాలాభారతి:** నిత్యం తుపాకులు, లాఠీలతో కనిపించే పోలీసులు బుధవారం మండల కేంద్రంలో పలుగులు, పారలతో దర్శనమిచ్చారు. ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమన్న పోలీసు నినాదాన్ని స్థానిక ఎస్సై చదవాల తిరుపతి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలో ప్రధాన రహదారి గతుకులమయంగా మారింది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న ఎస్ఐ తిరుపతి పోలీసులు, విజయ్ కుమార్ ఆంజనేయులు గతుకులు పూడ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సి వర్గీకరణ తీర్పును ఉపసంహరించుకోవాలి

- నల్లగొండ కలెక్టరేట్ వద్ద నిరసన

**నల్గొండ విశాల భారతి** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో భీమ్ ఆర్మీ చీఫ్ ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ ధర్నాకు మద్దతుగా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యములో నల్గొండ జిల్లా కేంద్రములో భాస్కర్ టాకీస్ చౌరస్తాలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ రేట్ వద్దకు చేరుకొని జాయింట్ కలెక్టర్ పూర్ణచంద్ర కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ ,రాష్ట్ర ,జిల్లా ,మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి సభ్యత్వాన్ని జయప్రదం చేయండి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి విశాల భారతి** భారతీయ జనతా పార్టీలో అందరూ సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కన్నేపల్లి మండల కేంద్రములో ఏమాజి ప్రారంభించారు. కన్నెపల్లిలో బిజెపి మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామన్న యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, మాజీ సర్పంచ్ పుల్లూరు రాజయ్య, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అజ్మీరా శ్రీనివాస్, గోమస దేవాజీ తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ఎలుగెత్తి చాటుదాం

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ(ఎంఎల్) ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం నిజాం ప్రభువుకు,వాడి తాబేదారులైన జమీం దారులు, భూస్వాములకు వ్యతిరేకంగా వీరోచితంగా జరిగిన ప్రజల సాయుధ పోరాటం చారిత్రాత్మక మైనదని,ప్రజలను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు భూమి,భుక్తి కోసం జరిగిన పోరాటం అణచబడ్డ ప్రజలందరూ మట్టి మనుషులు,ఎట్టి మనుషులు చేసిన పోరాటం (తిరుగుబాటు) అదని,4000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల త్యాగాలతో ఆ పోరాటం 1946 నుండి 1951 వరకు నడిచిందని,ఆ పోలాటంలో హిందువులు, ముస్లీంలు,ఇతర మతస్తులు అందరూ కలసికట్టుగా పాల్గొని సాగించారని,షేక్ బందగి,దొడ్డి కొమురయ్య,చిట్యాల ఐలమ్మ,దేవులపల్లి వెంకటేశ్వర రావు,భీమిరెడ్డి నర్సింహా రెడ్డి,ఆరుట్ల రామచంద్రా రెడ్డి,గంగవరపు శ్రీనివాస రావు,షోయబుల్లాఖాన్,చిర్రా చిన్నమల్సూరు,పెద్ద మల్సూరు ఇలా ఎందరో ఆ పోరాటంలో త్యాగం చేశారని అన్నారు. ప్రజల ఐక్యతతో సాగిన ఆ విరోచిత పోరాటాన్ని ఎత్తి పట్టాలని, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణ ప్రజల సాయుధ పోరాటాన్ని కీర్తిస్తూ ప్రజల ఐక్యతను చాటుతూ రాష్ట్ర వ్యాప్తంగా సభలు,సమావేశాలు నిర్వ హించాలని పిలుపునిస్తున్నదని,మొదట 13వ తేదీన జనగామ జిల్లా కడివెండి దొడ్డి కొమరయ్య స్థూపం వద్ద,కామారెడ్డి గూడెం షేక్ బందగీ స్థూపంల వద్ద నివాళిసభ నిర్వహించాలని నిర్ణయించిందని,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్, బి.శ్రీను, అశోక్,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**మునుగోడు విశాల భారతి** మండల కేంద్రంలోని బుధవారం 5వ రోజు సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు.మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మెన్ బొడ్డు నాగరాజు గౌడ్ ఈ కార్యక్రమంలో జంపాల యాదయ్య, జంపాల మారయ్య ,జంపాల, ముత్యాలు జంపాల అక్షిత్ , జంపాల శీను, మునుగోటి లింగస్వామి, అర్చకులు మునగాల శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు



# 'విశ్వం' నుంచి మొరాకో మగువా సాంగ్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్ గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఎలక్ట్రిఫైయింగ్, గ్రూవీ నంబర్ మొరాకో మగువాతో మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. చేతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ డైనమిక్ సాంగ్ కు పృధ్వీ చంద్ర, సాహితీ చాగంటి ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. లైవ్లీ టెంపో, షిఫ్టింగ్ రిధమ్స్ తో సాంగ్ అదిరిపోయింది. రాకేందు మౌళి లిరిక్స్ తెలుగు, ఇంగ్లీష్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసింది. గోపీచంద్, కావ్య థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ, ఎలిగెన్స్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు. ఎక్సోటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మొరాకో మగువా సాంగ్ మ్యూజిక్ ప్రమోషన్‌లు కు చార్ట్ బస్టర్ స్టార్ట్ ఇచ్చింది.

# మంచి మనసు చాటుకున్న సుప్రీమ్ హీరో




సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారు సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్. ఎన్నో సందర్భాల్లో ఛారిటీ కార్యక్రమాలు చేసి తన మంచి మనసు చాటుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షా లు, వరదలతో ఇబ్బంది పడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ కు అందించారు. తాజాగా ఆయన విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి తన విరాళం అందజేశారు. ఈ రోజు విజయవాడ చేరుకున్న సాయి దుర్గతేజ్ మొదట శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆ తర్వాత అమ్మ అనాథాశ్రమానికి వెళ్లి అక్కడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అమ్మ అనాథశ్రమానికి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయల విరాళం అందించారు. అమ్మ ఆశ్రమానికి సొంత భవనం కట్టిస్తానని 2019లో తన పుట్టినరోజున మాటిచ్చిన సాయి దుర్గతేజ్... చెప్పినట్లుగానే 2021లో బిల్డింగ్ కట్టించి ఇచ్చారు. మూడేళ్ల పాటు అమ్మ అనాథాశ్రమాన్ని దత్తత తీసుకుని మొత్తం ఖర్చులన్నీ భరించారు. సాయి దుర్గతేజ్ మంచి మనసుకు ఆశ్రమవాసులతో పాటు ప్రజలందరి ప్రశంసలు దక్కాయి. మేనమామ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారి నుంచి సేవా గుణాన్ని పుణికిపుచ్చుకున్న సాయి దుర్గతేజ్ భవిష్యత్ లోనూ తనకు వీలైనంతగా సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి తనవంతుగా అండగా నిలబడాలని భావిస్తున్నారు.



# Sharwa37 నుంచి దియా గా సంయుక్త



చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర AK ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్ కు జోడిగా సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంయుక్త పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పోస్టర్ ద్వారా ఆమె పాత్రను దియా గా పరిచయం చేశారు మేకర్స్. సంయుక్త సంప్రదాయ శాస్త్రీయ నృత్యం చేస్తూ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ #BSS12 నుంచి సమీరగా సంయుక్త

యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ #BSS12, ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మైల్ స్టోన్ మూవీగా నిలుస్తోంది. హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక విలువలతో మ్యాసీవ్ స్కేల్ లో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ. సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. 400 ఏళ్ల నాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సంయుక్త ఫీమేల్ లీడ్ లో నటిస్తున్నారు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ సంయుక్త పాత్రను సమీరాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్లాస్ షెల్ఫ్‌లపై రకరకాల నిర్మాణాలు కనిపిస్తుండగా, ఇంటెన్స్ లుక్స్ తో కూడిన మోడరన్ అమ్మాయి లుక్‌లో సంయుక్త అద్భుతంగా కనిపించింది.



# 'స్వయంభూ' నుంచి వారియర్ గా సంయుక్త ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్ గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్‌క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్ లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్‌హీరోయిన్‌లు గా నటిస్తున్నారు. ఈ రోజు సంయుక్త బర్త్ డే. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సంయుక్త ఫస్ట్ లుక్ పోస్టర్ లో విల్లు, బాణాలు పట్టుకుని వారియర్ గా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ సోషల్ మీడియా వైరల్ అవుతుంది.



# 'భలే ఉన్నాడే'లో స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ చేశాను

## యాక్ట్రెస్ అభిరామి

యంగ్ హీరో రాజ్ తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్ట్రెస్ అభిరామి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. నా జర్నీ గురించి రెండు పదాలలో చెప్పాలంటే.. హ్యాపీ యాక్సిడెంట్ (నవ్వుతూ). నేను ఏదీ ప్లాన్ చేసిన రాలేదు. ఎలాంటి సినీ నేపథ్యం లేదు. అమ్మ నాన్న బ్యాంక్ ఉద్యోగులు. మిడిల్ క్లాస్ అమ్మాయిని. టీవీలో యాంకర్ గా చేశాను. తర్వాత ఫిల్మ్ ఆఫర్స్ వచ్చాయి. కొన్ని సినిమాలు చేశాను. తర్వాత యుఎస్ వెళ్లి చదువుకున్నాను. పెళ్లి చేసుకొని అక్కడే కొన్నాళ్ళు సెటిల్ అయ్యాను. తిరిగిరావడంలో కూడా ప్లాన్ లేదు. ఇదొక వండర్ ఫుల్ జర్నీ. నచ్చిన వృత్తిలో వున్నాను. నేను చాలా లక్కీ. మారుతి గారు కాల్ చేసిన ఈ సినిమా, క్యారెక్టర్ గురించి చెప్పారు. తర్వాత డైరెక్టర్ శివసాయి వర్ధన్ కథ, క్యారెక్టర్ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇమ్మిడియట్ గా చేయాలని డిసైడ్ అయ్యాను. ఇందులో నా క్యారెక్టర్ పేరు గౌరీ. తను బ్యాంక్ ఎంప్లాయ్. అమ్మనాన్న బ్యాంక్ ఉద్యోగులే కావడంతో ఇది నాకు పర్సనల్ గా కనెక్ట్ అయ్యే క్యారెక్టర్. సింగిల్ మదర్, స్ట్రాంగ్ ప్రిన్సిపల్ వున్న విమెన్ క్యారెక్టర్ నాది. డైరెక్టర్ గారు మదర్ తో పాటు ఒక సిస్టర్ లా కనిపించేలా క్యారెక్టర్ ని తీర్చిదిద్దారు. గౌరీ స్ట్రాంగ్ విమెన్. తనలో సీరియస్ నెస్ తో పాటు హ్యుమర్, ఎమోషన్ వుంటుంది. సినిమా త్రూ అవుట్ నా క్యారెక్టర్ వుంటుంది. మదర్- సన్ రిలేషన్షిప్ సినిమాకి సోల్ గా వుంటుంది. ఈ సినిమాకి నా క్యారెక్టర్ ఎమోషనల్ యాంకర్ లా వుంటుంది. అలాగే ఈ సినిమాలో సింగీతం గారు, లీలా గారి పాత్రల మధ్య నడిచే కథ కూడా బ్యూటీఫుల్ గా వుంటుంది, శివసాయి వర్ధన్ ఫస్ట్ టైం డైరెక్టర్ లా అనిపించలేదు. తనకు చాలా క్లారిటీ వుంది. క్లియర్ విజన్ తో వుంటారు. సినిమాకి ఎంతకావాలో ఏమి కావాలో తెలుసు. చాలా ఫ్లెక్స్ బుల్ గా వుంటారు. -నిజానికి నేను ఒప్పకున్న మొదటి సినిమా ఇదే. తర్వాత మహారాజా, సరిపోదా శనివారం వచ్చాయి. ఆ రెండు ముందుగా రిలీజ్ అయ్యాయి. నేను ఎప్పడూ కథనే చూస్తాను. మహారాజ, సరిపోదా శనివారం ఎలా అయితే కథ నచ్చి చేశానో.. 'భలే ఉన్నాడే' చేయడానికి కారణం కూడా కథే. నాకు కథ, క్యారెక్టర్ నచ్చితే మరో ఆలోచన లేకుండా చేస్తాను. -నేను ఆ సినిమా సమయంలోనే డిగ్రీ చేయడానికి యుఎస్ వెళ్లాను. ఆ సినిమాని చాలా రోజుల తర్వాత చూశాను. సినిమా చాలా మంచి విజయం సాధించింది.




# కళింగ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను

## బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు ఇప్పుడు 'కళింగ'తో హీరో మరియు దర్శకుడిగా రాబోతున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 13న విడుదల కాబోతోన్న ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. 'ఎవరు ఎంత బిజీగా ఉన్నా.. రోజంతా ఉన్న అలసటను తీర్చుకోవడానికి సినిమాలు చూడటం అనేది మన కల్చర్‌లో భాగం. కరోనా తరువాత అందరూ ఓటీటీకి అలవాటు పడ్డారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా ప్రయోగాలు వస్తున్నాయి. చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తే భయపెట్టించేలా ఉన్నాయి. ఈ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను తీసిన ధృవ, నిర్మాతలకు మంచి లాభాలను రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత దీప్తి కొండవీటి మాట్లాడుతూ.. 'కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. పాటలు, మ్యూజిక్ గురించి అంతా మాట్లాడుకుంటారు. ఆర్‌ఆర్ మ్యాజిక్‌ను థియేటర్లో చూడాల్సిందే. అక్షయ్ విజువల్స్ అద్భుతంగా ఇచ్చారు. సంజు ఈ చిత్రంలో హ్యాండ్సమ్ విలన్‌గా కనిపిస్తాడు. కిరోసిన్ చేసిన ఆర్యనే ఈ చిత్రానికి కూడా ఉండాలని అనుకున్నాం. మా ఈవెంట్‌కు తిరువీర్ గారు రావడం ఆనందంగా ఉంది. యాకూబ్ గారు అద్భుతంగా డైలాగ్స్ రాశారు. ప్రగ్యా ఈ చిత్రంలో ఎక్సలెంట్‌గా అనిపిస్తుంది. ఆమె కళ్లతోనే నటించింది. లుక్స్ పరంగానూ తెరపై అద్భుతంగా కనిపిస్తుంది. ధృవ గారి డెడికేషన్, ప్యాషన్ వల్లే మేం ఈ రోజు ఇక్కడ ఉన్నాం. పృథ్వీ గారు ఈ చిత్రం కోసం ప్రాణం పెట్టి పని చేశారు. సెప్టెంబర్ 13న మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత పృథ్వీ యాదవ్ మాట్లాడుతూ.. 'కళింగ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. విష్ణు శేఖర్ ఇచ్చిన ఆర్‌ఆర్‌తో సినిమా వేరే లెవెల్‌కు వెళ్లింది. అక్షయ్ విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. ప్రగ్యా నయన్ మాకు ఎంతో సహకరించింది. ధృవ వాయు ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్. సెప్టెంబర్ 13న రాబోతోన్న మా చిత్రాన్ని అందరూ చూడండి' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.